# వాడపల్లి క్షేత్రంలో ఐదవ రోజు అధ్యయనోత్సవాలు వైభవంగా

## గరుడ, సింహ, హంస వాహనాలపై స్వామివారి ప్రత్యేక దర్శనం





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 19** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు ఐదవ రోజు గురువారం వైభవంగా కొనసాగాయి. ఉదయం తీర్థ బిందె కోసం నదీజలాల సేకరణతో కార్యక్రమాలుప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి సహిత లక్ష్మి హోమం నిర్వహించారు.

నిత్యసేవల్లో భాగంగా దివ్యప్రబంధ పారాయణం భక్తిశ్రద్ధలతో సాగింది. సాయంత్రం పల్లకీ సేవతో పాటు గరుడ, సింహ, హంస వాహనాలపై స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆళ్వారుల వారి ప్రత్యేక దర్శనం భక్తులను ఆకట్టుకుంది. ఈ వైభవోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్

నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలునిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి సభ్యులు తమ్మన సాయి ప్రసాద్, పెండ్యాల భవాని, వాడపల్లి సుందర శేషావతారం, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# సీఎం చేతుల మీదగా అంజికి ఉగాది పురస్కారం..



కాత్రేనికోన పెన్ పవర్ మార్చి 19:రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉగాది పురస్కారం నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా అందుకోబోతున్నాను..

నిజంగా తెలుగు వారికి ఉగాది పండుగ ఒక ప్రత్యేకం...

నాకైతే ఎన్నో ఉగాది పండగలు వచ్చాయి... వచ్చిన ప్రతీసారి ఏదో శుభ సూచకమే... కానీ ఈ ఉగాది మాత్రం నిజంగా భగవంతుని అనుగ్రహన చిత్రకళ రంగాలలో నాకంటూ ఒక అద్భుతమైన, అరుదైన, ప్రత్యేకమైన స్థానాన్ని ఇచ్చింది ఈ ఉగాది

ఈ కొత్త తెలుగు సంవత్సరం పరాభవ నామ సంవత్సరం తొలి రోజు ఉగాది పూట మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉగాది పురస్కారాలలో నాకు పేరు ప్రకటించడం... ఎంతో మంది ప్రముఖుల పక్కన నాకు స్థానం దక్కడం నిజంగా చాలా చాలా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఇంతటి మహత్తర అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి, మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటూ నన్ను ఇంతగా అభిమానిస్తూ, ప్రోత్సాహం అందిస్తున్న మిత్రులకు, పత్రికా మిత్రులకు శ్రేయోభిలాషులకు అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

## చింతలూరు నూకాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 19;**చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారిని ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు.

ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ వీరి అప్పారావు గౌడ్,ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆలయ సాంప్రదాయాలతో సాదర స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే బండారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లని తల్లి, చంటి పిల్లల సంరక్షిణి చింతలూరు నూకాలమ్మ జాతర గోదావరి జలాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారు నర్సిపూడి ఊడుగులమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

## మర్రివీడు లో విజయా ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం.



ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 19: మండల పరిధి మర్రివీడు గ్రామంలో ఏలేశ్వరం విజయా ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ సుగర్ వ్యాధి వైద్యులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు, ఎముకలు, కీళ్లు, వెన్నెముక శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సఖి రెడ్డి వెంకట్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వి. సూర్యారావు లు సుమారు 400 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, రక్త, ఎముకల సాంద్రత పరీక్షలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ సఖి రెడ్డి వెంకటేశ్వర రావు గారి 36వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

# అంగరంగ వైభవంగా సి ఆర్ సి ఉగాది సంబరాలు

## ప్రారంభమైన సిల్వర్ జూబ్లీ నాటిక పోటీలు





**ఆత్రేయపురం, పెన్ పవర్, మార్చి 19:**
ప్రతి సంవత్సరం నిర్వహించబడుతున్న సి ఆర్ సి ఉగాది నాటకోత్సవాలు ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ సందర్భంగా గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాహిత్యం, సంస్కృతి, కళారంగాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ సి ఆర్ సి సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, సి ఆర్ సి చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఉగాది పర్వదినం సందర్భంగా డాక్టర్ రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం టీటీడీ సూపర్వైజర్ బ్రహ్మశ్రీ గుల్లపల్లి శివశర్మ వేదపండితులను సత్కరించారు. వివిధ రంగాల్లో సేవలందించిన సప్తగిరి హేచరీస్ అధినేత సత్తి సూర్యనారాయణ రెడ్డి (పెడబాబు)కు సి ఆర్ సి ఉగాది పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.

అనంతరం "అమ్మ చెక్కిన బొమ్మ", "కన్నీటికి విలువెంత" నాటికలను ప్రదర్శించారు. ఈ నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకుని ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు నాయకుడు ఆకుల రామకృష్ణ, కంఠం శెట్టి శ్రీనివాసరావు, సి ఆర్ సి అధ్యక్షులు తాడి నాగమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీర రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నతేజ రెడ్డి, డైరెక్టర్ కె. సూర్య నరేష్ కుమార్ రెడ్డి, నడింపల్లి వెంకట సుబ్రహ్మణ్యం వర్మ, పటాన్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినీ నటులు గౌతమ్ రాజు, గుండు సుదర్శన్, విజయభాస్కర్, సారిక రామచంద్రరావు, త్రిమూర్తులు, గంటా రామ్మోహన్ తదితరులు హాజరై ఉత్సవాలకు శోభను చేకూర్చారు.

# వేలిచేరు శివారులో కోడిపందాలపై పోలీసుల దాడి -- నలుగురు అరెస్ట్

**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 19**: అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వేలిచేరు గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందాలపై పోలీసులు దాడి నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం తో గురువారం సాయంత్రం ఆత్రేయపురం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి సంఘటన స్థలానికి చేరుకుని ఆకస్మికంగా రైడ్ చేపట్టారు.

పోలీసులు చేరుకునే సరికి కొంతమంది అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించగా, నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. వారిద

వద్ద నుండి రూ. 4,200 నగదు కోడిపందాలకు ఉపయోగిస్తున్న రెండు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు అక్కడ కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు నిర్ధారించారు.

అక్రమంగా జూదం నిర్వహించడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం వంటి ఆరోపణలపై పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, పరారైన ఇతరుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.



ఇటీవల పండుగల సీజన్ నేపథ్యంలో కోడిపందాలు పెరుగుతున్నాయని, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా కోడిపందాలుజరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# దేవగుప్తంలో ఐదు రోజుల పాటు శివ పంచాయతన యాగం



**అల్లవరం, పెన్ పవర్, మార్చి 19** దేవగుప్తంలో కొలువైయున్న ఉమాపార్వతి సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో నేటి నుంచి ఈ నెల 24 వరకు నక్షత్ర నవగ్రహ పూర్వక శివపంచాయతన యాగ సహిత శ్రీసుబ్రహ్మణేశ్వర యాగం నిర్వహించబడుతుందని వేద పండితులు పోచినపెద్ది శ్యామ్ శర్మ గురువారం తెలిపారు. వేద పండితులు మరువాడ వెంకటేశ్వరశర్మ పర్యవేక్షణ, పోచిన పెద్ది నరసింహమూర్తి బ్రహ్మత్తంలో జరిగే ఐదు రోజుల యాగంలో కుంకుమార్చన, అష్టోత్తర కలశాభిషేకం. అన్నాభిషేకం, రుద్రాభిషేకం, 'హోమాలు, వల్లీదేవ సేన సమేత సుబ్రహ్మణేశ్వర స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. యాగం ఐదో రోజున మంగళవారం భీమవరం మావుళ్లమ్మ అమ్మవారి ఆలయ వేద పండితులు ఈవని వెంకట రామచంద్ర సోమయాజీ వారిచే స్వామివారి ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నెల 25 న బుధవారం నాడు మహా పూర్ణాహుతి, యాగభస్మధారణ, బారీ అన్నసమరాధన జరుగుతుందన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే యాగానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు యాగానికి విచ్చేస్తున్నారని శ్యామశర్మ తెలిపారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో... శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఉగాది సందడి..

**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 19**: స్థానిక పాత బస్టాండ్ వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నూతన తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవనామ సంవత్సరం ఉగాది వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ మహిళా సహ కార్యదర్శి బంగారు సత్యవతి, జి. లక్ష్మీ నాగమణి షడ్రుచుల ఉగాది పచ్చడి భక్తులకు పంచిపెట్టారు.

సుమారు 400 మంది భక్తులు ఉగాది వేడుకల్లో పాల్గొని ఉగాది పచ్చడి ని ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వి.హెచ్.పి. సాంస్కృతిక విభాగ్ కన్వీనర్ కటకం కిరీటి బాబు, మండల వి. హెచ్.పి. మహిళ కార్యదర్శి పి.దేవి, మాతృశక్తి అధ్యక్షురాలు కె. రమాదేవి, సహ కార్యదర్శి జి. గిరిజ, కె.రమ్య, గౌరవ మహిళ అధ్యక్షులు పి. కుమారి, సుగుణ, జి. వెంకటరమణ, పి. కుమార్,హైమవతి తదితరులు పాల్గొన్నారు





# నూకాంబిక ఆలయంలో ఘనంగా పంచాంగ శ్రవణం



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 19;** ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీపరాభవ నామ సంవత్సరంలో ప్రజలు అందరికీ శ్రేయస్సును, సంతోషాన్ని అందించాలని వారంతా ఆకాంక్షించారు. కార్యక్రమంలో వంశపారంపర్య పంచాంగ శ్రవణకర్తలు చింతలూరు సత్యనారాయణరావు, చింతలూరు పూర్ణ చంద్ర ప్రభాకరరావు, అల్లంరాజు రామకృష్ణ మూర్తి, దేవాదాయ శాఖ సిఎఫ్ఓ బాలాజీ రాంప్రసాద్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ వీరి అప్పారావు గౌడ్,ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, కమిటీ సభ్యులు గన్ని వెంకట్రావు, పసుపులేటి వీరబాబు,ఆలయ మాజీ చైర్మన్ వైట్ల శేషుబాబు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ పవన్, అటెండర్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరు నూకంబికా అమ్మవారిని దర్శించుకున్న చిర్ల జగ్గిరెడ్డి, పిల్లి సూర్య ప్రకాష్



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 19;** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, రామచంద్ర పురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ చింతలూరు గ్రామంలో వెలసిన శ్రీ నూకంబికా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అధికారులు వారికి స్వాగతంపలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నర్సిపూడి ఉడుగులమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# బ్లైండ్ స్కూల్ కి సిద్ధార్థ విద్యార్థుల సాయం

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 19;** ఆలమూరు, రావులపాలెం రెండు సిద్ధార్థ స్కూళ్లలో విద్యార్థులు అంతా రావులపాలెంలో ఉన్న శుభోదయం బ్లైండ్ స్కూల్ అండ్ హాస్టల్ వారికి సాయంగా రూ. 6,21,145 సాయం అందించారని సిద్ధార్థ పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన సమక్షంలో మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ స్కూల్లో విద్యార్థులు శుభోదయం బ్లైండ్ స్కూల్ అండ్ హాస్టల్ యాజ మాన్యం వారికి ఆ మొత్తం సాయాన్ని అందించారు. విద్యార్థులు తమ వంతు సాయంగా సహాయం చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దీనికి సహాయ సహకారాలు అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సాయం అందించడం, తోటి వారికి సహాయపడడం గర్వించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ అండ్ ప్రైమరీ ప్రిన్సిపల్స్ గుణశేఖర్, జెస్సినా, రావులపాలెం సిద్ధార్థ స్కూల్ ఎఒ ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ ఆశీర్వాదం, అనిలా, ఉపాధ్యాయులు, బ్లైండ్ స్కూల్ నిర్వాహకులు, పాల్గొన్నారు.



# గొల్లపాలెం శివాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు





**కాజులూరు, పెన్ పవర్, మార్చి 19:** పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగను శ్రీ కిరాణా స్వీట్స్ ఽ మార్చంట్స్ సంఘం సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శివాలయంలో జరిగిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య సాగాయి.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సంఘ సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిరుదా రవి,గుండా రాంబాబు,కొప్పిశెట్టి లక్ష్మి నారాయణ, కొత్త సూర్య నారాయణ,వెంకటేశ్వరరావు,గెల్లి కృష్ణ,బత్తుల శివకృష్ణ,ఏడిద నాని,నూలు ప్రసాద్, సత్యనారాయణ, నూలు వాసు,దేగల సూరిబాబు, కొత్త శ్రీను,కొత్త కాశీపండు,దేగల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం లో డొక్కా సీతమ్మ సేవాసమితి ఉగాది పచ్చడి పంపిణీ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 19:** స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో డొక్కా సీతమ్మ సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ సేవాసమితి సభ్యులు నూతన తెలుగు శ్రీపరాభవ నామ సంవత్సరం శు భాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. గత రెండు సంవత్సరాల నుంచి బాలాజీ చౌక్ సెంటర్లో ఉగాది పర్వదినాన ఉగాది పచ్చడిని పుర ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సఖి రెడ్డి విజయబాబు,సిహెచ్ చైర్మన్ వాగు రాజేష్,మెల్లిపాక నాగేంద్ర,సిరి ఫుడ్స్ కృష్ణ , కుర్రం గోవిందు,పబ్లిక్ స్కూల్ మాస్టర్ సత్యనారాయణ, నడికట్ల వెంకన్న,తిరగటి సత్యనారాయణ,పంపన సూరిబాబు,స్కూల్ చైర్మన్ శ్రీను,డొక్కా సీతమ్మ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఆలమూరు జనార్ధన స్వామి ఆలయంలో వైభవంగా పంచాంగ శ్రవణ కార్యక్రమం




**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 19;**నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో గురువారం ఉగాది మహా పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దేవస్థానం వారు ప్రచురించిన పంచాంగాలను ఆలయ చైర్మన్ భైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్ లు ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ పండితులు ద్విభాష్యం రవి శర్మ పంచాంగ శ్రవణం చేసి సంవత్సర,ద్వాదశ రాశుల ఫలితాలను విశ్లేషించారు. అనంతరం ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు,అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులతో కల్సి పంచాంగ శ్రవణ కర్త ద్విభాష్యం రవిశర్మ, ప్రముఖ శైవాగమ పండితులు, టీటీడీ వార్షిక సత్కార గ్రహీత కాళ్ళకూరి సూరి పండులను దుస్సాలువా కప్పి సత్కరించారు. జనార్ధన స్వామి వారి అనుగ్రహంతో పరాభవనామ సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవస్థానము సిబ్బంది పాల్గొన్నారు.

**పోటెత్తిన భక్తులు**

ఉగాది సందర్భంగా జనార్ధన స్వామి వారి ఆలయానికి భక్త జనం పోటెత్తారు. స్వామివారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యుత్ శాఖ ఏడి సిహెచ్ శ్రీధర్ స్వామి వారిని దర్శించుకున్నారు.

